VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

* 4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

మూడువేల వ్యవసాయ సహకార సంఘాల స్థాపనకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

చైనా సందర్శించి వచ్చిన పార్టీ ప్రతినిధివర్గం నివేదికను ఆధారంచేసుకొని, ఇంకా మిగిలివున్న ద్వితీయ ప్రణాళికా కాలంలో దేశంలో మూడువేల వ్యవసాయ సహకార సంఘాలు స్థాపించాలనే నిర్ణయం తీసుకొన్నానని లోక్‌సభలో వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్ తెలిపారు.

విశాలాంధ్ర

205904

సంపుటి 6 * విజయవాడ శనివారం ఫాల్గుణం 10-1879 [మార్చి 1-1958] * సంచిక 329

నిమ్నజాతుల వారికి శాసన సభల్లో స్థానాల రేటాయింపుకాలం

రాజ్యసభలో ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

నిమ్నజాతులకు, కొండజాతులవారికి శాసనసభల్లో స్థానాలను కేటాయించే కాలాన్ని పది నుండి ఇరువది సంవత్సరాలవరకూ - అంటే 1970 వరకూ పొడిగించవచ్చునని నేడు రాజ్యసభలో అన్ని పక్షాలవారు తమ అంగీకారం తెలిపారు.

అణ్వాయుధాలతో ఎదురుదాడికి సన్నాహం ఆత్మహత్యా సదృశం

బ్రిటిష్ రక్షణ విధానంపై కామన్సు సభలో లేబర్ నాయకుడు జాన్ స్ట్రాచీ విమర్శ

ప్రపంచ వినాశానికిది దారి తీయగలదని హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 27

అణ్వాయుధాలతో రష్యాపై ఎదురుదాడి చేయాలని బ్రిటన్ చేపట్టిన విధానం ఆత్మహత్యా విధానంతప్ప మరొకటి కాదని లేబరు సభ్యుడు జాన్ స్ట్రాచీ నేడు కామన్సు సభలో విమర్శించారు.

కామన్సుసభవారు బ్రిటిష్ అణుయుద్ధ విధానాన్ని నేడు 317-261 వోట్లతో ఆమోదించారు. ప్రభుత్వానికి 56 వోట్ల మెజారిటీ వచ్చింది.

లేబరు ప్రతిపక్షంవారు పెట్టిన ఒక సవరణ వీగిపోయింది. సవరణకు అనుకూలంగా 273 వోట్లు రాగా ప్రతికూలంగా 318 వోట్లు వచ్చాయి.

అణ్వాయుధాల దెబ్బరింపును అడ్డం పెట్టుకొని రూపొందించిన ఈ రక్షణ విధానాన్ని తిరస్కరించాలని ప్రతిపక్షంవారు విజ్ఞప్తి చేశారు.

శిఖరాగ్ర సమావేశం జరిగేవరకు బ్రిటన్‌లో రాకెట్ స్థావరాల నిర్మాణాన్ని వాయిదా వేయాలనికూడా ప్రతిపక్షంవారు కోరారు.

రక్షణ మంత్రి డంకన్ శాండిస్ చర్చను ప్రారంభించారు.

ప్రతిపక్షం తరఫున జాన్ స్ట్రాచీ చర్చను సమీక్షిస్తూ బ్రిటిష్ విధానం ఆత్మహత్యా సదృశ్యమనీ, ప్రపంచ వినాశన కారిఅనీ విమర్శించారు.

ఆదిలోనే రష్యాపై హైడ్రోజన్ బాంబులను విసరడానికి బ్రిటన్ సిద్ధంగా వున్నట్లు ఈ విధానంవల్ల ద్యోతకమవుతుందనీ, ఈ విధానాన్ని బ్రిటిష్ ప్రజలంగీకరించ జాలరనీ ఆయన అన్నారు.

చర్చకు యుద్ధమంత్రి క్రిస్టోఫర్ సోమేస్ సమాధానం ఇచ్చారు.

అణ్వాయుధాలతో ఎదురుదెబ్బ తీసే స్థితిని రష్యావారు కల్పించబోరనే తామనుకొంటున్నామన్నారు.

రష్యావారు జాగ్రత్తగా బేరీజు వేయడంవల్ల ప్రపంచ యుద్ధం రాదనీ, వారు తప్పుడంచనాలు వేసినప్పుడే ప్రపంచయుద్ధం వస్తుందనీ చెప్పారు.

ఆంధ్రనుంచి రాజ్యసభకు ఎన్నికలు

13 మంది నామినేషన్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 27

ఆంధ్రనుంచి రాజ్యసభకు ఎన్నికకావలసిన ఆరు స్థానాలకు మొత్తం 13 మంది నామినేషన్ల దాఖలుచేశారు. ఇందులో నలుగురు కాంగ్రెసువారు, ఒకరు కమ్యూనిస్టు, మిగతావారు ఏ పార్టీకి చెందనట్లు వ్రాసుకొన్నారు.

నామినేషన్లు వేసినవారి వివరాలు:

నాన్ల వెంకటేశ్వరరావు, హెచ్. శామ్యూల్, ఎస్. చెన్నారెడ్డి, శ్రీ గుడి సీతారాముర్తిపిళ్లై - మీరు నలుగురూ కాంగ్రెసువారు. కె. ఎల్. నరసింహం (కమ్యూనిస్టు), చక్రధర్ (సోషలిస్టు), ఇస్కా రామయ్య, హెచ్. సీతారామిరెడ్డి, జె. హెచ్. సుబ్బయ్య, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ప్రొఫెసర్ కిషన్‌చంద్, ఎం. ఎస్. నాగప్ప.

ఇందులో శ్రీ కె.ఎల్. నరసింహం, చెన్నారెడ్డి, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ప్రొఫెసర్ కిషన్‌చంద్, హెచ్. శామ్యూల్ ఇంతవరకూ రాజ్యసభ సభ్యులుగా వున్నారు. మార్చి 1వ తేదీన స్క్రూటిని, 4న ఉపసంహరణలు, మార్చి 24న పోలింగు.

బెంగుళూరు కాల్పులపై న్యాయ విచారణ

జరపాలని మైసూరు శాసన సభలో డిమాండు

బెంగుళూరు, ఫిబ్రవరి 27

బెంగుళూరు హిందూస్తాన్ విమాన ఫ్యాక్టరీ కార్మికులపైపోలీసులు మొన్న సాగించిన కాల్పులు, లాఠీచార్జీలను గురించి న్యాయ విచారణ జరిపించాలని మైసూరు రాష్ట్ర శాసన సభలో ప్రజాసో. పార్టీ సభ్యుడు శ్రీ పుట్టణ్ణయ్య నేడొక ప్రతిపాదన చేశారు.

గవర్నరు ప్రసంగంపై చర్చ సందర్భంలో వీరీ ప్రతిపాదన చేశారు. పోలీసులు జరిపిన లాఠీచార్జీలను తాను కళ్ళారా చూచానని, పోలీసులు కార్మికులను అమానుషంగా కొట్టారనీ ఆయన తెలిపారు. కబ్బన్ పార్కువద్దకి ఊరేగింపును పోలీసులు అడ్డగించగా ఊరేగింపులోని కార్మికులంతా కూర్చుండిపోయారనీ, అలా కూర్చున్నవారిని పోలీసులు నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జిచేశారనీ తెలిపారు.

ఈ కాల్పులను గురించి ప్రధాన న్యాయమూర్తిచేత విచారణ జరిపించవలసిందిగా ఆయన ప్రతిపాదించారు.

కాల్పులను గురించి బహిరంగ విచారణ జరిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక కార్మిక సంఘాలుడిమాండుచేశాయి. ప్రభుత్వ అధీన బెలిబోన్ ఫ్యాక్టరీ, యంత్ర పరికరాల ఫ్యాక్టరీ కార్మిక సంఘాల నాయకులుకూడా బహిరంగ విచారణ జరపాలని ప్రకటనలు చేశారు.

హిందూస్తాన్ విమాన ఫ్యాక్టరీ కార్మికులకూ యజమానులకూ మధ్యవచ్చిన తగాదాను పరిష్కరించేందుకు ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలనికూడా వీరు కోరారు.

హిందూస్తాన్ విమాన ఫ్యాక్టరీ లాకౌటు ఈవేళకూడా కొనసాగుతూంది.

రష్యాలో అణ్వాయుధ పరీక్షలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 27

రష్యాలో నేడు రెండు అణ్వాయుధాలను పరీక్షించారని అమెరికా అణుశక్తి కమిషనువారు నేటిరాత్రి ఒక ప్రకటనచేశారు.

నేడు పరీక్షించిన రెండు ఆయుధాలుకూడా మేగాటన్ తరగతికి చెందినవనీ, వీటిలో కలుపుకొని గత అయిదురోజుల్లోకూడా రష్యా మూడు పారిశ్రమపరీక్షలు జరిపిందనీ వారు పేర్కొన్నారు.

ఈ పారిశ్రమపరీక్షలు నష్టపరిహారాలకి ఉత్తరంగా జరిగాయన్నారు.

సోవియట్ ప్రభుత్వం జరిపిన పారిశ్రమపరీక్షలను అమెరికా అణుశక్తి కమిషనువారు ఇంతవరకు 29 ని గురించి ప్రకటనలు చేశారు.

మంగోలియా సాంస్కృతిక ప్రతినిధివర్గం

మార్చి మొదటి తేదీని రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

మంగోలియా ప్రజారిపబ్లిక్ (ఔటర్ మంగోలియా) నుండి సాంస్కృతిక ప్రతినిధివర్గం ఒకటి, భారత ప్రభుత్వ ఆహ్వానంపై రేపు మార్చి మొదటి తేదీన మనదేశం వస్తూంది.

ఈ ప్రతినిధివర్గంలో ప్రసిద్ధ నర్తకులు, గాయకులు మొత్తం 19 మంది ఉంటారు. శనివారంనాడు వీరు విమానంలో కలకత్తావచ్చి, అక్కడనుండి ఢిల్లీ చేరుకొంటారు.

మార్చి 2, 3 తేదీల్లో వీరు ఢిల్లీలో ప్రదర్శన లిస్తారు. అక్కడినుండి లక్నో, కలకత్తా మొదలయిన ప్రదేశాల్లో ప్రదర్శన లిస్తారు. వీరు మనదేశంలో మొత్తం 15 రోజులుంటారు.

సమిష్టి క్షేత్రాలకు స్వంత ట్రాక్టర్లు

సోవియట్ పార్టీ కేంద్ర కమిటీ ఆమోదం

మాస్కో, ఫిబ్రవరి 27

సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకు స్వంత ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాలు వుండాలని క్రుశ్చేవ్ చేసిన సూచనను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీవారు ఆమోదించారని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

క్రుశ్చేవ్ ఈ సూచనను క్రిందటి నెలలో చేసినప్పుడు దానివల్ల సోవియట్ వ్యవసాయరంగంలో నూత్న శకం ప్రారంభంకాగలదని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

కేంద్రకమిటీవారు మొన్న మంగళ బుధవారాలలో సమావేశం జరిపి ఈ విషయమై క్రుశ్చేవ్ సమర్పించిన నివేదికను పరిశీలించారు. ఈ ప్రతిపాదనలు చాలా సరియైనవనీ సరియైన అదనులో చేసినవనీ పేర్కొంటూ తీర్మానం చేశారు.

సుప్రీం సోవియట్ ఆమోదించేలోగా ఈ ప్రతిపాదనలను గురించి వ్యవసాయ క్షేత్రాలలోను, పరిశ్రమలలోనూ, ఇతర సంస్థలలోనూ దేశవ్యాప్తంగా విరివిగా చర్చలు జరపాలని విజ్ఞప్తిచేశారు.

బుగ్గారం ఎన్నికల ప్రచారంలో కాంగ్రెసువారి ఆపదమొక్కులు

కాంగ్రెసు ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ వాడవాడలా కమ్యూనిస్టు దళాల ప్రచారం

('విశాలాంధ్ర' విలేఖరి)

జగిత్యాల, ఫిబ్రవరి 27

బుగ్గారం ఉపఎన్నికలో ఉభయపక్షాల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కమ్యూనిస్టు నాయకులు, తమ పార్టీ విధానాలను వివరిస్తూ, ప్రభుత్వ విధానాలు ప్రజా సామాన్యానికి ఏ విధంగా పనికిరానివిగా వున్నాయో వివరిస్తున్నారు. కాంగ్రెసు మంత్రులూ, కార్యకర్తలూ తమ విధానాలను వివరించడానికిమారు వ్యక్తిదూషణకు, ఆపదమొక్కులకు దిగుతున్నారు.

బుగ్గారం ఉపఎన్నికలో పి. డి. యఫ్. అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ఎల్లారెడ్డిగారు ఇతర ప్రముఖులు నియోజకవర్గంలో పర్యటిస్తూ ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వంయొక్క నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఎన్నికల సందేశాన్ని గ్రామగ్రామాన, వాడవాడకు, ఇంటింటా అందజేస్తున్నారు. పాలకొల్లు బాలికల పథకం, ఖమ్మం బుర్రకథలు, రాఘవరెడ్డిగారి వైష్ణవికదళం బుర్రకథలు, చిత్రవిచిత్ర వేషాలద్వారా ప్రజలను ఉర్రూతలూగిస్తున్నారు. ప్రజల్లోపెద్ద కదలిక వచ్చింది. పరిస్థితులు కాంగ్రెస్ వారికి వ్యతిరేకంగా తయారవుతున్నవి. తమ అభ్యర్థిని ఎలాగైనా గెలిపించాలని మంత్రులు ఒకరి తర్వాత ఒకరు దిగుతుతి అవుతున్నారు. ఇప్పటికి అయిదుగురు మంత్రులు నియోజకవర్గంలో వర్యంచారు. రకరకాల ఆశలుపెట్టి కాంగ్రెసుకు ఓటు చేయమంటున్నారు. అంతటితో తృప్తిచెందక శ్రీ ఎల్లారెడ్డిగారిని, కమ్యూనిస్టులను బండబూతులు తిట్టుతున్నారు.

సంజీవయ్య మంత్రిగారు మోహన్ రావుపేట, చిన్నమెట్టుపల్లి, రేచపల్లి, అల్లీపురం తదితర గ్రామాలు పర్యటిస్తూ ముఖ్యంగా హరిజనవాడలకు వెళ్ళి మీకు ఇంత స్థలాలకు భూములిస్తామని, ఏదో ఒక స్థలం నోటు చేసుకుంటున్నారు. దున్నుకోవడానికి లావుని భూములిచ్చి పట్టాలు చేస్తామని, కమ్యూనిస్టులు గెలిచినా వారి చేతుల్లో ఏమీలేదని వారు సమ్ములనే బ్రతిమాలుకోవాలని కాంగ్రెసుకు ఓటు వేయాలని నానారకాల ఆశలు పెట్టుచున్నారు.

ఇంతకాలంఎక్కడున్నారు?

హరిజన మంత్రి సంజీవయ్యగారు కొండాపురం వెళ్ళి హరిజనుల ఇళ్లలో ప్రవేశించి భోజనాదాలు అయినట్టుగా నటించి హరిజనులతో కలిసి నీళ్ళు తెప్పించుకొని త్రాగినారు. హరిజనులతో మాట్లాడుతూ మీ ఇండ్లస్థలాలు ఇరుకుగా ఉన్నవి ఇండ్లకు వేరేస్థలం ఇస్తాము దున్నుకోవడానికి భూములిస్తాము అంటూ మెల్లగా కాంగ్రెసుకు ఓటువేయాలన్నారు. కొండాపురం హరిజనులు మీరు మంత్రి పదవిలో ఎంతకాలం నుంచి ఉన్నారని ప్రశ్నించారు. చాలా కాలమైనదని మంత్రిగారన్నారు. అప్పటినుండి ఎక్కడకు పోయారు? ఇప్పుడెందుకు వచ్చారు? అంతా తెలుసు మాకు 10 సంవత్సరాల నుండి రానివి ఇప్పుడే వస్తారూ? వచ్చినవాటికే తీసుకుంటాం! అని హరిజనులు చక్కటి సమాధానం ఇచ్చారు. తర్వాత సంజీవయ్యగారు అక్కడనుండి వెళ్ళిపోయారు.

మంత్రి తిమ్మారెడ్డిగారు బోగినపల్లి, సాతారం చిన్నమెట్టుపల్లి తదితర గ్రామాలు పర్యటించారు. వీరి వెంట పోలీసులు కూడా ఉంటున్నారు. తిమ్మారెడ్డిగారు తిరిగిన ప్రతి గ్రామంలో కుల పెద్దలను, గ్రామ పెత్తందార్లను పిలిపించుకుంటూ, వారితో కాంగ్రెసుకు ఓట్లు వేయిస్తామని ప్రమాణాలు చేయించడంవని గా పెట్టుకున్నారు. దానితోపాటు వారు ఉపన్యసించిన ప్రతి బహిరంగ సభలోనూ కూడా ప్రత్యేకించి దాడి సాగిస్తున్నారు. కమ్యూనిస్టులు గూండాలనీ, గొంతులు కోస్తారనీ అన్నారు. ఎల్లారెడ్డిగారు గొంతులు కోస్తారని ప్రకటనలు చేసిన ఆ సామ్రాజ్యవాద ఏజంట్లు రోజులు దగ్గరపడ్డాయి.

మీ రిపబ్లిక్‌కి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదుల ఏజంట్లు ఫకీర్ అలీ మీర్జా, బహాయర్ ఇరాన్‌లో ప్రకటనలు చేశారు.

మీ రిపబ్లిక్‌కి వ్యతిరేకంగా అమ్మాన్‌లోకూడా సామిర్ రిఫాయి మున్నగు అనేకమంది సామ్రాజ్యవాద ఏజంట్లు ప్రకటనలు చేశారు. నీరు నాలాకాలంగా సామ్రాజ్యవాదుల తొత్తులు - ఘోరుతున్నారు.

నాయకు డన్నారు. వెనక "ఒకసారి రాత్రి కమ్యూనిస్టులు నా ఇంటి తలుపు కొట్టినారు. నేను లేచేసరికి వెళ్ళిపోయారు" అని ఒక కథ కూడా అల్లారు. ఎల్లారెడ్డి గెలిస్తే గొంతులు కోస్తారని బెదిరించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు సంపాదించుటకు పూనుకున్నారు తిమ్మారెడ్డిగారు. అంతేగాక నేను మంత్రిని ఎల్లారెడ్డి ఎవడు? తలుచుకుంటే ఎల్లారెడ్డిని అరెస్టు చేయించగలము! మాదే రాజ్యం!! ఓటు కాంగ్రెసుకు ఇస్తే నేను పనులు చేస్తాము!!! ఎల్లారెడ్డి గెలచినా మాకన్నకేచ్చి బ్రతిమాలుతాడు. దరఖాస్తులు పెట్టుతాడు! ఆ దరఖాస్తులు బుట్టదాఖలా చేస్తాము" అంటూ బెదిరింపు ఉపన్యాసాలు దంచుతున్నారు.

గ్రామాలలో కుల పెద్దలకు ఆశలు చూపడం లంచాలు ఇవ్వడం ప్రారంభించారు. మంత్రుల అండచూచుకొని భూస్వాములు, కాంగ్రెసు కార్యకర్తలు కమ్యూనిస్టుపార్టీ బహిరంగ సభల్లో రౌడీ చర్యలు చేసు పూనుకున్నారు. కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల అరికించుటకు బెదిరించుట తిట్టుటకు దిగారవుతున్నారు. ఈనెల 26వ తేదీ నాడు కమ్యూనిస్టు పార్టీ తరఫున రామాజీపేటలో బహిరంగసభ జరిగినది. ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం అధ్యక్షులగు శ్రీ ఆయల్ల లక్ష్మీనరసింహారెడ్డిగారు ఉపన్యసిస్తుండగా అక్కడ ప్రోత్సాహయున్న కాంగ్రెస్‌వారుకొంటె ప్రశ్నలు వేసి సభను విచ్ఛిన్నం చేయుటకు పూనుకున్నారు. కాంగ్రెస్ నినాదాలిస్తూ కేకలువేస్తూ రౌడీ చర్యలకు దిగినారు. వీరి చర్యలను ప్రజలు అసహ్యించుకొని బహిరంగసభల్లో అల్లరిచేసి వారు చెప్పేది ఏమిటో వినకుండా చేయుట సంచితికాదని హెచ్చరించారు. మీ బహిరంగసభల్లో వారు అల్లరిచేయడంలేదుగదా? వారి బహిరంగసభల్లో మీరెందుకు అల్లరి చేయాలి? అంటూ మీటలు మేము వినాలి. విన్నవర్వా మాకు వచ్చిన వారికి ఓటు వేస్తామని ప్రజలు సంతరించినవర్వా కాంగ్రెసువారు ఓడుకున్నారు. తర్వాత బహిరంగ సభ జరిగింది.

ఆపద మొక్కులు

ఈనెల 1వ తేదీన కొయిల్లలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి ప్రారంభోత్సవం జరిపారు. మంత్రి కె. నరసింగరావుగారు వచ్చారు. ఇక్కడ పాలమాకుల చెరువుక్రింద కాగితాల పేటలోనున్న ముస్లిములు సేవ్యం చేస్తారు. వీరితో అక్కడ కాంగ్రెసువారు చెరువుట్టి పెంచాలని మంత్రి వస్తానని గారుగారికి దరఖాస్తు పెట్టించారు. వెంటనే మీరు సహకారం కొరకు మంత్రిని ఎన్నికలవరకుచ్చారు మంత్రిగారు. వారు హైద్రాబాదు వెళ్లి చీఫ్ ఇంజనీరుతోచెప్పి ఆర్డరు బారికేయించారు. దానిఫలితంగా ఒక ఓవర్సీయర్ వచ్చి పాలమాకుల చెరువు క్రింద యున్న భూమిని సర్వేచేస్తూ వాళ్ళకు సన్నం వేస్తున్నాడు. అయితే ముస్లిములు కొంచెం గ్రహించుకోవడం జరిగింది. పట్టాలు మా ప్రాణం చెరువు పరిస్థితుకు అనుమతి అసలే లేదు. ఇది మన. యి. మన. స్థలంలో

సైనిక పద్దు కింద నూరు కోట్లు

పాకిస్తాన్ బడ్జెట్

కరాచీ, ఫిబ్రవరి 27

పాకిస్తాన్ ఆర్థిక మంత్రి అంజద్ అలీ 1958-59 బడ్జెట్‌ను నేడు కేంద్ర శాసనసభలో ప్రవేశపెట్టారు. సైనిక ఖర్చుల కింద దీనిలో నూరు కోట్ల రూపాయలకుపైగా కేటాయించారు.

ఈ సంవత్సరానికి రెవిన్యూ ఆదాయం 143.7 కోట్లని అంచనా వేశారు. సైనిక వ్యయంకింద దీనిలోనుండి 80.85 కోట్లను తీసుకొంటారు. దరూక 6.89 కోట్లు పెట్టుబడి నిలవల్లోనుంచి, 14.2 కోట్లను అమెరికా సహాయంలో నుంచి తీసుకొంటారు.

ఆగ్నేయాసియా దేశాల పరస్పర సహకారం

చౌలా అవసరమని బర్మా, లావోస్ ప్రధానుల ప్రకటన

రంగూన్, ఫిబ్రవరి 27

ఆగ్నేయాసియాదేశాల మధ్య పరస్పర సహకారం సరిగా పెంపొందడం చాల అవసరమని బర్మా, లావోస్ ప్రధాన మంత్రులు నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటనచేశారు. అగ్రరాజ్యాల మధ్య వైషమ్యాలకు ఆందోళన తెలిపారు.

చేర్చబడలేదు. ఇరిగేషన్ బడ్జెటు లేదు. దీనికి సంబంధించిన స్థానం లేదు, సుంజలీలేదు ఇదంతా జె. వి. గారి ఎన్నికల తతంగం తప్ప మరేమీకాదు.

మొన్న 23వ తేదీనాడు రాయికల్లు గ్రామంలోకూడా ఇలానే జరిగినది. కరీంనగరం ఇంజనీరు, మెట్టుపల్లి తాలూకా ఆఫీసరు, కాంగ్రెస్ కార్యకర్త సీగుర్తి గోపాల్‌రావు ఒక జీపులో వచ్చి ఇక్కడి రైతులను వెంటబెట్టుకొని చెర్వువద్దగల్లకు తీసుకవెళ్ళారు. చెర్వు మరమ్మతుకు వివరాలు తెలుసుకుందామని వచ్చారని చెప్పారు. వెంటనే చెర్వు మరమ్మతు జరుగుతుందని కాంగ్రెసువారు ప్రచారం చేస్తున్నారు.

ఈ విధంగా కాంగ్రెస్ మంత్రులు వెళ్ళిన ప్రతి గ్రామంలో ప్రజలకు ఏదో ఒక ఆశ పెడుతున్నారు. చెరువులు కుంటలు బాగుచేస్తామంటున్నారు. బావులు త్రవ్విస్తామంటున్నారు. వెట్టివారికిఅప్పుచేయిస్తామంటున్నారు. కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించకపోతే ఎవరినో గెలిపించి కాంగ్రెసు అది చేయలేదు ఇది చేయలేదంటె లాభమేమిటి? రెండుసార్లుమారు కాంగ్రెసు అభ్యర్థులను ఓడించాము. మళ్ళా గెలిపించిన తర్వాత చూడండి! అంటూ కాంగ్రెసు మంత్రులు ప్రజలు ఓట్లడుగుతున్నారు.

ఇంగ్లండులో ఘోర విమాన ప్రమాదం

బోల్టన్: ఫిబ్రవరి 27

ఇంగ్లండులో లాంకషైర్ సమీపంలోని బోల్టన్‌వద్ద ఒక విమానం మంచులో కూలిపోయింది. విమానంలోని 38 మంది ప్రయాణీకులు చనిపోయారు.

వడగళ్ల వాన బీభత్సం

రాయపూర్ జిల్లాలో ఆరుగురి దుర్మరణం

రాయపూర్, ఫిబ్రవరి 27

రాయపూర్ జిల్లాలో ఈవేళ పెద్ద వడగళ్ళవాన కురిసిన ఫలితంగా ఆరుగురువ్యక్తులుచనిపోయారు, 20 మందికి పైగా గాయపడ్డారు.

గోలీకాయలంత పెద్దవడగళ్లు పది నిముషాలపాటు పడ్డాయి. ఈవడగళ్ళ వానవల్ల దాదాపు పది గ్రామాలలోని యిళ్ళు అనేకం కూలిపోయాయి. ఉల్లిపాయలంటు, చెరకుపంట బాగా దెబ్బతిన్నాయి.

సూడాన్‌లో జనరల్ ఎన్నికలు

ఖార్టూమ్, ఫిబ్రవరి 27

సూడాన్‌లో జనరల్ ఎన్నికలు ఈవేళ ప్రారంభమయాయి. సూడాన్ స్వాతంత్ర్యం పొందిన తరువాత ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. ప్రజలు చాలా ఉత్సాహంతో పోలింగులో పాల్గొంటున్నారు. ఆటవికజాతులవారు కూడా ఓటు చేయడానికి వచ్చారు. సూడాన్‌లో స్త్రీలకు ఓటింగుహక్కు లేదు.

కలకత్తా హార్బరు కార్మికుల సమ్మె

కలకత్తా, ఫిబ్రవరి 27

చౌదరి కమిషన్ సిఫారసులను తక్షణం అమలు జరపాలని డిమాండు చేస్తూ కలకత్తా డాక్, హార్బరు కార్మికులు ఈవేళ పాక్షిక సమ్మె చేశారు. కార్మికులు పోస్టర్లతోనూ, నినాదాలతోనూ హార్బరు కమిషనర్ ప్రధాన కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్ళి, అక్కడ చెదిరిపోయారు.

దేశంలోని హార్బరు పనివారి పరిస్థితులను గురించీ, జీవితత్వాలను గురించీ చౌదరి కమిషన్ లోగడ కొన్ని సిఫారసులు చేసింది.

"సామ్రాజ్యవాదులబంట్లతో కడవరకూ పోరితీరుతాం"

— నాజర్ ఉద్ఘాటన

లండన్, ఫిబ్రవరి 27

అమ్మాన్, బాగ్దాదుల్లోని సామ్రాజ్యవాదుల తొత్తులతో మనం పోరాడితీరుతాం అని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడు డమాస్కస్ ప్రజల నుద్బోధిస్తూ చెప్పారు.

వేలాది సిరియన్ ప్రజల హర్షధ్వానాలమధ్య అధ్యక్షుడు నాజర్ చేసిన ప్రసంగాన్ని రేడియోప్రసారం చేసింది. ఐక్య అరబ్ రిపబ్లిక్ సేనలను సమీకరించిన తర్వాత నాజర్ ఈ ప్రసంగాన్ని చేశారు.

ఈ సామ్రాజ్యవాద తొత్తులతో ప్రజలు ఐక్యమైనా తేల్చుకోవలసిరోజు వస్తుందనీ ఆయనఅన్నారు.

జోర్డాన్ - ఇరాక్ విదేశాంగ మంత్రులు సామిర్ రిఫాయి, బుత్రస్ బుట్రస్ బహాయర్, ఇరాక్ మాజీ ప్రధాని ఫకీర్ అల్ జమాలీలు సామ్రాజ్యవాదుల ఏజంట్లుగా పని చేస్తున్నారని నాజర్ పేర్కొన్నారు. వీరు ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు చేశారన్నారు.

ఇతర దేశాలలో అరబ్బులు సామ్రాజ్యవాదులతోను, వారితొత్తులతోను ఇంకా పోరాడుతున్నారు. వారి పోరాటానికి మనం బాసటిగా నిలుద్దాం అని నాజర్ అన్నారు.

సోదరులారా! బాగ్దాదు అమ్మాన్‌లలో మన ఐక్యరిపబ్లిక్‌కి వ్యతిరేకంగా ప్రకటనలు చేసిన ఆ సామ్రాజ్యవాద ఏజంట్లు రోజులు దగ్గరపడ్డాయి.

మీ రిపబ్లిక్‌కి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదుల ఏజంట్లు ఫకీర్ అల్ జమాలీ, బహాయర్ ఇరాన్‌లో ప్రకటనలు చేశారు.

మీ రిపబ్లిక్‌కి వ్యతిరేకంగా అమ్మాన్‌లోకూడా సామిర్ రిఫాయి మున్నగు అనేకమంది సామ్రాజ్యవాద ఏజంట్లు ప్రకటనలు చేశారు. నీరు నాలాకాలంగా సామ్రాజ్యవాదుల తొత్తులు - ఘోరుతున్నారు.

పాలంపర్తి పద్ధతిలోనూ, మార్క్సిస్టు దృష్టిలోనూ, అద్వైతాన్ని వివరించే వ్యాసాలు

సందేశం

(అద్వైత సంచిక)

వెలువడింది

112 పేజీలు వెల: 1-50

బుకింగ్‌హాంపేట (పోస్టు) విజయవాడ - 2

హేవిళంబి నామ సంవత్సరం
చాంద్రమాన ఫాల్గుణమాసం
దుర్ముఖి 14-05
ఆంధ్ర 19-22

విశాలాంధ్ర

శనివారం 1-3-58
ఫాల్గుణం 10-1879

బుగ్గారం ఉపఎన్నిక

బుగ్గారం నియోజకవర్గంలో రేపు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఉపఎన్నిక జరుగబోతోంది. పి. డి. ఎఫ్. కమ్యూనిస్టు పక్షము – కాంగ్రెసూ యీ ఎన్నికలో సరాసరి పోటీచేస్తున్నాయి.

జనరల్ ఎన్నికలతర్వాత, ఆంధ్రదేశంలో ఇప్పటికి అయిదు ఉపఎన్నికలు జరిగాయి. ఇది ఆరోది.

వీటిలో ఒక్క భద్రాచలం మినహాయిస్తే, మిగతా అన్నింట్లోనూ ప్రభుత్వ పక్షమైన కాంగ్రెసు, పరాజయం పొందింది. ఈ ఫలితాలనుబట్టి ప్రజలు, ప్రభుత్వవిధానాలను ఆమోదించటం లేదని స్పష్టమైనప్పటికీ, ప్రతిఉపఎన్నికా ప్రభుత్వానికి గుణపాఠంగాను, పాలకవర్గానికి కనువిప్పుగానూ తయారవడం అవసరం.

కనుక, బుగ్గారం నియోజకవర్గంలోని ఓటర్లు తమ జీవితానుభవంద్వారా ఆంధ్ర ప్రభుత్వ విధానాలను, పరిపాలననూ పరీక్షించి సరైన తీర్పు యివ్వవలసి వుంటుంది.

కాంగ్రెసు పరిపాలనలో ప్రజలపట్ల, ప్రజా సమస్యలపట్ల శ్రద్ధ సన్నగిలింది. శాసనసభలో మెజారిటీవుందన్న ధీమాతోను, అహంకారంతోనూ మంత్రివర్గం ప్రజాభిప్రాయాన్ని కించిత్తు కూడా ఖాతరుచేయడం లేదు. వాస్తవానికి ఆంధ్ర ప్రదేశ్ అనతరించిన తర్వాత రాష్ట్రాభివృద్ధికి ఎన్నో వనరులు సమకూరాయి. అయినా, వాటిని సద్వినియోగం చేసే ప్రయత్నం స్వల్పమైపోయింది.

ఎంతసేపూ టాలాటోలీ మాటలతో ప్రజల్ని మభ్యపెట్టాలని చూడటం తప్పితే, తాము ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలుపర్చాలన్న ఆలోచనే లేదు. అభ్యుదయ పథకాల క్రింద కోట్లకు కోట్లు ఖర్చుపెడుతున్నా, ప్రభుత్వ యంత్రాంగవినీతికీ, దుబారాకూ ఆలవాలంగా ఉండటంవల్ల ఆశించిన ఫలితం సిద్ధించడం లేదు.

ఈ లోపభూయిష్టమైన పరిపాలనవల్ల తెలుగుదేశం ఎన్నో యిక్కట్లకు లోనుగావలసి వస్తోంది. వ్యాపారాదులకం గానూ. పారిశ్రామికంగానూ చెప్పుకోదగ్గ అభివృద్ధి కన్పడటం లేదు. దాంతో సామాన్యప్రజల జీవితం ఆనాటికానాడు దుర్భరమౌతోంది; నిరుద్యోగం పెరిగిపోతోంది.

భూసంస్కరణలను గురించిన మాటలు కోటలు దాటుతున్నా, కాలుమాత్రం గడపదాటడం లేదు. పైపెచ్చు దొంగ ఆర్డినెన్సులు ప్రకటించి భూసంస్కరణలను నీళ్ళు కార్చడానికి కుట్రలు పన్నారు. భూస్వాములు బినామీ పట్టాలను సృష్టించి భూములన్నిటినీ మార్పిడి చేస్తూంటే ప్రభుత్వం పట్టించుకోకపోగా, అలాంటి అక్రమ విధానాలను, పంపకాలనూ బుద్ధిపూర్వకంగా ప్రోత్సహిస్తోంది.

ఆంధ్రదేశంలో లక్షలాది ఎకరాలభూమి బంజరుగా పడివుంది. అయినా వారిని సాగులోకి తెచ్చి పంటలు పండించేందుకు సేవచేసేవారికి అవకాశమే కల్పించడంలేదు. పైపెచ్చు సాగుచేస్తున్న సేవచేసేవారినికూడా భూములనుంచి తరిమివేస్తున్నారు.

కౌలుచట్టాన్ని రక్షించడం కనీసమని ప్రభుత్వం చట్టాలు తెచ్చింది. కాని ఆచరణలో, భూస్వాములు పేలాది కౌలుదార్లను భూములనుంచి వెళ్ళగొడుతున్నా పట్టించుకోలేదు.

నీటికితోడు ఆంధ్రప్రభుత్వం పన్నులపై భూమిశిస్తులు పెంచింది. సర్చార్జీలు విధించింది. వ్యాపారపంటలపై అదనపు పన్నులు వేసింది. ఇలా ఎంతసేపూ పన్నులభారం మోపడం తప్పితే ప్రజలకు కల్గించిన ఉపయోగాలేమీ కన్పడటంలేదు.

ఇలాగే పారిశ్రామికాభివృద్ధికికూడా ఆంధ్ర ప్రభుత్వం చేసిన కృషి పూజ్యం. ఆంధ్రదేశానికి ఎరువులఫ్యాక్టరీ ఎంతో అవసరమైనప్పటికీ ఇంతవరకు దాన్ని స్థాపించే ప్రయత్నం లేదు. పంచవర్ష ప్రణాళికల క్రింద మద్రాసు లాంటి రాష్ట్రాల్లో ఎన్నో పరిశ్రమలు పెంపొందుతున్నప్పటికీ, మన ఆంధ్రదేశం మాత్రం చెప్పుకోతగ్గ ముఖ్యపరిశ్రమ కొక్కదానికి నోచుకోలేక పోయింది.

అలాగే విద్యుచ్ఛక్తి, విద్య, వైద్యం, ఆరోగ్యం మున్నగు విషయాల్లోకూడా అవసరాలకు తగిన అభివృద్ధి జరగడంలేదు. ఎంతోడబ్బు దుర్వినియోగమై పోతున్నది.

ఈ దుర్వ్యయాన్ని ఆపి, సక్రమ విధానాలపై ఆంధ్రదేశాన్ని అభివృద్ధి పొందించాలంటే కాంగ్రెసు పరిపాలనలోని లోసుగులను తొలగించడానికి – శాసనసభ లో పలబడుటా కూడ – తీవ్రమైన పతిఘటన అవసరం.

బుగ్గారం నియోజకవర్గంలో పి. డి. ఎఫ్. కమ్యూనిస్టు అభ్యర్థియైన శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారు 30 ఏళ్ళుగా ప్రజలకు సేవచేస్తూ ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న కమ్యూనిస్టునాయకులు. వీరితో కాంగ్రెసు అభ్యర్థిగా కడుడుగట్టిన అభివృద్ధి నిరోధక భూస్వామి పోటీచేస్తున్నారు.

మంత్రుల మద్దతుతో భూస్వామ్యవర్గం పేదవారిని బెదరించి ఓట్లు కాజేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నాలన్నిటినీ బుగ్గారం నియోజకవర్గంలోని ఓటర్లు నమ్ముచేసి, కాంగ్రెసు అభ్యర్థిని ఓడిస్తారనీ, పి. డి. ఎఫ్. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎల్లారెడ్డిగారిని గెలిపించి తద్వారా కాంగ్రెసు పరిపాలనపట్ల ప్రజలకున్న అసంతృప్తిని ప్రతిబింబిస్తారనీ ఆశిస్తున్నాం.

హంగరీనుండి రష్యా సైనికుల ఉపసంహరణ

బుడాపెస్ట్, ఫిబ్రవరి 27

హంగరీనుండి 17 వేల మంది సోవియట్ సైనికుల ఉపసంహరణను సోవియట్ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సైనికుల్లో కొందరన్నదే హంగరీనుండి వెళ్ళిపోయారని హంగరీ విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపాడు.

ఆంధ్ర నుంచి కేరళకు బియ్యం వ్యాపారం

ప్రతిపక్షాల విమర్శలకు కేరళ ఆహారమంత్రి శ్రీ జార్జి జవాబు

తిరువనంతపురం, ఫిబ్రవరి 27

ఆహారమంత్రి నేను శాసనసభలో చేసిన ప్రసంగాన్ని విన్నమీదటకూడా ఆంధ్రనుంచి కేరళికి బియ్యం కొనుగోలుపై విచారణ జరిపించాలని సభ్యులు కోరితే పక్షంలో అలాగే జరిపిస్తామని ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ నేడు కేరళ శాసనసభలో చెప్పారు.

అంతకు ముందు ఆహార మంత్రి పై ప్రకటన చేస్తూ ఆంధ్ర నుంచి ప్రభుత్వం బియ్యం కొనుగోలు చేయడంలో కొన్ని అవకతవకలు జరిగాయని చేసిన ఆరోపణలు నిరాధారమని చెప్పారు.

గవర్నరు ప్రసంగంపై రెండు రోజులు సాగిన చర్చకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, ఆహార మంత్రి చేసిన ప్రకటన పూర్తిగా సభ్యులకు అందిస్తామని చెప్పారు.

ఆంధ్ర-కేరళ బియ్యం కొనుగోలు వ్యవహారంపై ఆహారమంత్రి శ్రీ కె. సి. జార్జి ఇలాచెప్పారు

ఆదినుంచీ ప్రభుత్వమే బియ్యం కొనాలని పట్టుపడుతూవచ్చినబాధ్యతగల ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వంమీద నిరాధారమైన నీలాపనిందలు వేయడం చాలా శోచనీయం. వాస్తవ విషయాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించకుండా కేరళ కాంగ్రెసు కమిటీలాంటి బాధ్యతగల సంస్థ ఈ విషయమై తీర్మానం చేయడం మరీ శోచనీయం.

బియ్యం కొనుగోలు కోసం ఆంధ్రకు ఒక అఫీసును పంపాం. అలాగే అప్పటికున్న ధరలను మాకు తెలియజేశారు. అయితే మద్రాసులో వున్న ఒక కంపెనీ మార్కెటు రేటుకన్న తక్కువ రేటుకు బియ్యం సరఫరా చేస్తామని మాకు తెలిపింది. ఈ వ్యాపారంలో ప్రభుత్వానికి నష్టం వచ్చిందని అన్నడే వ్యాఖ్యానించడం అర్థరహితం. మేం ఆకంపెనీకి ఇంకా పూర్తిగా డబ్బు చెల్లించలేదు. మొత్తం ఖరీదులో 95 శాతం మాత్రమే చెల్లించాం.

కేంద్ర ప్రభుత్వం కొనే ధరలకు, ఈ కంపెనీలు సప్లయిచేసే ధరలకు భేదంవుందనికూడా విమర్శిస్తున్నారు. నిజమే. అత్యవసర సరుకుల చట్టం అమల్లోకి వచ్చిన తేదీకి పూర్వం మూడు నెల్ల దామాషా ధర చొప్పున కేంద్రప్రభుత్వం చెల్లిస్తున్నది. కంపెనీలు మనకు సప్లయి చేసే బియ్యానికి మార్కెటు రేట్లు కోరుతూవచ్చాయి. కేంద్ర చట్టం ప్రకారం తక్కువ ధర చెల్లించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వానికి కంపెనీలు కొనుగోలు చేసిన తర్వాత ఆ మిగిలిన దానికే కేంద్రం తన ధరలు నిర్ణయిస్తుంది.

ఆంధ్రనుంచి వచ్చే బియ్యం అంతా నాణ్యమైనదే కాదని పరోక్షంగా విమర్శిస్తోంది. ఆంధ్రనుంచి కొనే బియ్యాన్ని అధికారులు పరీక్షించి కేంద్రం కొనే బియ్యం కన్న ఇది మేలురకం అని నిర్ణయించారు.

సరఫరాదార్లకు ఇస్తున్న అయిదణాల కమిషనే చాలా ఎక్కువ అనేది సరియైన విమర్శ. పేదరికంలోని ట్రెయిన్‌వేటు కార్మికులు బస్తాకు ఆరణాలు కమిషన్ ఇస్తామన్నప్పటికీ ఆంధ్రనుంచి బియ్యం తేవడానికి ఇష్టపడ్డం లేదు. అందుచేత ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ ఎక్కువ అనడంలో అర్థంలేదు.

ఓనం పండుగకోసం అయిదువేల టన్నుల బియ్యాన్ని ప్రత్యేకంగా తెప్పించాం. ఆంధ్రలో బియ్యం కొనడానికి తోడ్పడవలసిందని తొలుత కేంద్రాన్ని అడిగాం. కాని రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రనుంచి బియ్యం కొనడం ప్రారంభిస్తే ధరలు విపరీతంగా పెరిగిపోతాయని చెప్పి కేంద్రం సహాయం నిరాకరించింది. అప్పుడు ట్రెయిన్‌వేటు కార్మికులద్వారా ఆంధ్రనుంచి బియ్యం కొనడంవల్ల ఎక్కువ మార్గం లేకపోయింది.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రలో బియ్యం కొనడంలో అంతరాయం కలిగించిందనీ, ఆంధ్రలోని ట్రెయిన్‌వేటు కార్మికులు బస్తాకు ఆరణాలు కమిషన్ ఇస్తామన్నప్పటికీ ఆంధ్రనుంచి బియ్యం తేవడానికి ఇష్టపడ్డంల

ఆజాద్ మృతికి ఆంధ్రలో పలుచోట్ల సంతాప ప్రకటన

పెదకాకాని, ఫిబ్రవరి 27

కేంద్ర విద్యా మంత్రి అబుల్ కలాం ఆజాద్ మరణానికి, అసన్‌సోల్ బొగ్గుగనిలో 182 మంది కార్మికుల దుర్మరణానికి సంతాప సూచకంగా హోటలతా టెక్‌స్టయిల్ మిల్లు మేనేజ్‌మెంటు, స్టాఫ్ కార్మికుల ఆధ్వర్యాన సభ జరిగింది. శ్రీ వి. కృష్ణమూర్తిగారు అధ్యక్షతవహించారు.

శ్రీ యు తు లు ఎస్. నరసింహమూర్తి, ఐ. కృష్ణమూర్తి, జె. పుల్లయ్య, గుమసుబ్రహ్మణ్యం, యూ నియన్ సహాయ కార్యదర్శి జొన్నల శివారెడ్డిగార్లు ఉపన్యసించారు.

పిమ్మట ఆజాద్ మరణానికి, అసన్‌సోల్ బొగ్గుగనిలో కార్మికుల దుర్మరణానికి సంతాపం, వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ తీర్మానాలు చేశారు.

జగ్గయ్యపేటలో హర్తాళ్

ఆజాద్ పరమపదించిన వార్త విని వెంటనే జగ్గయ్యపేట వర్తకులు, చేతి పనివారు తమ పనులు మానివేసి హర్తాళ్ జరిపారు. మహమ్మదీయులు మసీదులో ప్రార్థనలు జరిపారు. సాయంత్రం గాంధీ చౌకులో అన్ని పక్షాల వారిచే మహమ్మద్ రఫీఉద్దీన్ గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ వి. యస్. ఆర్ ఆంజనేయులు, బండి తిరుపతయ్య, సాధు రామకృష్ణయ్యగారు ఆజాద్ జీవిత విశేషాలు తెలియపర్చారు. జనాబ్ మహబూబ్ మరీఫ్‌గారు ఖురాన్ పఠించారు. ఆజాద్ మృతికి సానుభూతి తెలుపుతూ సభలో తీర్మానం గావించారు.

పాకలగ్రామ కమ్యూనిస్టు శాఖ సంతాపం

కందుకూరు తాలూకా పాకల గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం ఈ నెల 22 వ తేదీ రాత్రి జరిగింది. అబుల్‌కలాం ఆజాద్ మరణానికీ, అసన్‌సోల్ బొగ్గుగని ప్రమాదంలో దుర్మరణం పాలైన 182 మంది కార్మికుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ సమావేశంలోని వారందరూ రెండు నిమిషాలు లేచి నిలబడ్డారు.

పిమ్మట క్రొత్తగా చేరిన పార్టీ సభ్యులందరికీ పార్టీ కార్డులు ఇవ్వబడ్డాయి. జిల్లా కమిటీ సహాయకార్యదర్శి శ్రీ పి. రామకోటయ్యగారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

విజయనగరంలో సినిమాగృహాలమూత

ఆజాద్ మరణవార్త వినగానే విజయనగరంలోని ఆరు సినిమా గృహాలు మూసివేశారు. అన్ని కార్యాలయాల మీదవున్న జాతీయ పతాకాలు దించివేశారు. నగరంలోని దుకాణాలన్నీ మూసి హర్తాళ్ జరిపారు.

సాయంకాలం శ్రీ పొట్టి శ్రీరాములు సేవాసమితివారు సంతాప సభ జరిపారు. పూసపాటి సంఘ అధ్యక్షుడు శ్రీ అప్పన్న దొరగారు అధ్యక్షత వహించారు. డాక్టరు బి. వి. సంజీవరావు, శ్రీ మోహనరావు (సోషలిస్టు) మహారాజా కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ వసంతరావు వెంకటరావుగార్లు ఆజాద్ జీవిత విశేషాలను వివరించారు.

ఆజాద్ త్యాగనిరతిని కొనియాడుతూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు. తరువాతి పురవీధులు రెండు నిముషాలు మౌనం పాటించారు.

ఏలూరులో "కళ్యాణి" పత్రికా నిర్వాహకుల సంతాపం

ఏలూరులో "కళ్యాణి" (ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంఘ మాసపత్రిక) నిర్వహణకమిటీ సభ్యులు 23 వ తేదీ సాయంత్రం సమావేశమై గొప్పరవయిత, ఆదర్శవాదియైన ఆజాద్ మరణానికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానించారు.

తణుకులో సంతాపసభ

కేంద్ర విద్యామంత్రి అబుల్‌కలాం ఆజాద్ మృతికి సానుభూతిగా తణుకు పట్టణ వర్తకులందరు కొట్లు కట్టివేశారు. పట్టణంలోని బహుశాఖ సాధక పాఠశాల ఉదయం 10 గంటలనుంచి మూసివేయబడింది.

సాయంత్రం 5 గంటలకు గాంధీ చౌకులో శ్రీ మహమ్మద్‌గౌస్‌గారి అధ్యక్షతనుసంతాపసభ కలిగింది. మువ్వా రామస్వామిగారు ఖురాన్ పఠించారు. శ్రీయుతులు సత్తిరాజు రామ్మూర్తి, నిడదవోలు మృత్యుంజయరావు, మోహన్ శాంతిలాల్, సంకురాత్రి సుబ్బారావుగారలు ఉపన్యసించారు. శ్రీ కాట్రావులపల్లి సుబ్బారావుగారు సానుభూతి తీర్మానం సభలో ప్రవేశపెట్టగా యావన్మంది నిలబడి ఏకగ్రీవంగా ఆమోదించారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వంగవీటి సుబ్బారావుగారి తుది పలుకులతో సభ ముగిసింది.

కుంచలకుంటలో హర్తాళ్

నన్నపానేనిపేటతాలూకా కుంచలకుంట గ్రామంలో హర్తాళ్ జరిపారు. అన్ని దుకాణాలు మూసివేశారు. సాయంత్రం ఆజాద్ చిత్రపటాన్ని ఊరేగించారు. తరువాత శ్రీదమ్మవళం కృష్ణమూర్తిగారి అధ్యక్షతను సంతాప సభ జరిగింది.

సింగరేణి గని కార్మికుల సంతాపం

సింగరేణి కాలరీసు వర్కర్సు యూనియన్ ఆధ్వర్యాన నిన్న ఇచ్చట యూనియన్ ఆఫీసులో బహిరంగసభ జరిగింది. సింగరేణి కాలరీసు వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ టి. బి. విఠల్‌రావు, (ఎం. పి.) గారు సభకు అధ్యక్షతవహించారు.

సభవారు మౌలానా ఆజాద్ మృతి పట్ల సంతాపసూచకంగా ఒక నిమిషం పాటు మౌనం వహించారు. సభలో యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ జి. బాబయ్యగారు మౌలానా ఆజాద్ జీవిత విశేషాలను ఉద్గరించారు.

తదుపరి సయ్యద్ అబ్బాస్ నక్వీ (క్లర్కు) ఆజాద్ గుణగణాలను వర్ణించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణగారు మాట్లాడారు. అధ్యక్షులు శ్రీ టి.బి. విఠల్‌రావుగారు భారతదేశానికి ఎంతో అవసరమైన సమయంలో మౌలానా ఆజాద్ మన మధ్య వుండకపోవడం చాలా విచారమని తెలియజేశారు. ఆయన విద్యాశాఖలో జరిపిన అభివృద్ధికర కార్యక్రమాలను ఉదహరించారు.

హిందూస్తాన్ నౌకానిర్మాణ కార్మికుల సానుభూతి

విశాఖ హిందుస్తాన్ నౌకానిర్మాణ సంస్థలో పనిచేసేవారందరూ ఈ నెల 22వ తేదీ ఉదయం శ్రీ టి.వి. రాఘవాచారిగారి అధ్యక్షతను సమావేశమై, మౌలానా ఆజాద్ మృతికి గాఢ సంతాపం వెల్లడిస్తూ తీర్మానించారు. తీర్మానం ప్రతిని ప్రధాని నెహ్రూకు పంపించారు.

ఆదోని మిల్లు కార్మికుల సంతాపం

ఆదోని రాయలసీమ మిల్లు కార్మిక సంఘంవారు ఆజాద్ మరణం వినగానే మిల్లునుండి బయటికివచ్చి సంతాపసభ జరిపారు. అందరూ రెండునిముషాలు నిలబడి మౌనం పాటించారు.

ఆదోని మునిసిపల్ గ్రౌండ్సులో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆజాద్ కు జోహార్లు అర్పిస్తూ పలువురు ప్రముఖులు ఉపన్యసించారు.

కర్నూలులో

కర్నూలులో జమాయత్ ఉల్ ఉల్మా, పట్టణ కాంగ్రెస్, కమ్యూనిస్టుల సంయుక్త యాజమాన్యాన కొండారెడ్డి బురుజు మైదానంలో సంతాపసభ జరిగింది. పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీపాలాది రాయయ్యగారు అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు ఆజాద్‌కు భక్త్యంజలి సమర్పించారు. తరువాత అయిదు నిముషాలు మౌనం పాటించారు.

ఆళ్ళగడ్డలో సభ, ప్రార్థనలు

ఆళ్ళగడ్డ తాలూకాలోని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల ప్రతినిధులందరూ ఆజాద్ మృతికి సంతాపం ప్రకటించారు.

ఈ సందర్భంలో ఆళ్ళగడ్డ జయా మెడికల్ హాలు ఆవరణలో శ్రీ వంకదారి నందీశ్వరయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది.

ఆజాద్ ఆత్మశాంతికై ఆళ్ళగడ్డ, చాగలమర్రి మసీదులలో ప్రార్థనలు జరిపారు.

సత్తెనపల్లి పౌరుల జోహార్లు

మౌలానా ఆజాద్ మరణవార్త వినగానే సత్తెనపల్లి పట్టణంలోని అన్ని వర్గాలవారూ విచారించారు. 22 వ తేదీ పురయం నుండి మధ్యాహ్నం వరకు, వర్తకులు మూసివేశారు.

రాత్రి 8 గంటలకు గాంధీ చౌకులో పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభలో అనేకమంది పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల వారూ ప్రసంగించారు. పార్టీ శ్రీరాములుగారు అమరత్వం పొందిన సమయం తర్వాత మరణం ప్రభవంగా, అన్ని పార్టీల వారూ, పురప్రముఖులు అనేకమంది ఇక్కడ ఒకే వేదికమీద ప్రసంగించారు.

ఆజాద్ మృతిపట్ల సంతాప సూచకంగా సభికులంతా ఒకనిముషంపాటు మౌనంగాలేచి నిలబడ్డారు. సంతాప తీర్మానం ఆమోదించడంతో సభ ముగిసింది.

స్థానిక ఆఫీసర్లక్లబ్బుసభ్యులూ డా ఆజాద్ అకాలమరణానికి గాఢసంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

తుమ్మూరులో సంతాపసభ

తుమ్మూరు బోర్డు హైస్కూలులో శ్రీ జి. వి. రాఘవయ్య (హెడ్ మాస్టరు) గారి అధ్యక్షతను సంతాప సభ జరిగింది.

ఆజాద్ ఆత్మకు శాంతిచేకూరాలని కోరుతూ విద్యార్థులూ, ఉపాధ్యాయులూ కొంతసేపు మౌనం వహించారు.

ఆరోజున స్కూలు మూసివేయబడింది.

కోపూరు పంచాయితీ తీర్మానం

నెల్లూరుజిల్లా కోవూరుపంచాయితీ సమావేశం ఈనెల 25 వ తేదీన జరిగింది. మౌలానా అబుల్ కలాంఆజాద్, బులుసు సాంబమూర్తిగార్ల మరణానికి సంతాపం, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

ఉటుకూరులో హర్తాళ్

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా ఉటుకూరులో ఈ నెల 24 వ తేదీన హర్తాళ్ జరిగింది. అన్ని దుకాణాలు, హోటళ్ళు మూసివేశారు.

తాలూకా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ల సమావేశం (గంపలగూడెం), ఉటుకూరు గ్రామ కమ్యూనిస్టు కమిటీ సమావేశాలలో ఆజాద్ మృతికి సానుభూతి వెల్లడిస్తూ తీర్మానించారు.

ఏలూరులో

ఏలూరులో శిక్షణ పొందుతున్న ఆంధ్ర ప్రదేశ్ గ్రామసైద్యుల సంఘంవారు ఆజాద్ మరణించిన వార్త విన్నవెంటనే సంతాప సభ జరిపారు. ఆజాద్ ఆత్మశాంతి కోసం అయిదు నిముషాలు మౌనం పాటించారు.

పామర్రు

కృష్ణాజిల్లా పామర్రు స్థానికోన్నత పాఠశాలలో ఈ నెల 24 వ తేదీన సంతాపసభ జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ కలగర సుబ్బారావుగారు అధ్యక్షతవహించారు. మధ్యాహ్నం స్కూలు మూసివేయబడింది.

పామర్రు వయోజన విద్యాలయంలోకూడా సంతాపసభ జరిగింది.

ఒంగోలు

ఆజాద్ మృతికి సానుభూతి తెలుపుతూ ఒంగోలు కొండమీది దేవాలయంవద్ద సభ జరిగింది. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఈ సభను ఏర్పాటు చేశాయి. ప్రజలు ఒక నిముషం సేపు మౌనంగా నిలబడ్డారు.

చీరాల

చీరాల రెడీమేడ్ ఓనర్సు అసోసియేషన్‌వారు శ్రీ వై. రంగనాయకులుగారి అధ్యక్షతను సమావేశమై ఆజాద్ మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

పెద్దాపురం

పెద్దాపురం ఆంజనేయస్వామి ఆలయంవద్ద ఈనెల 22వ తేదీన సంతాప సభ జరిగింది. ఉపన్యాసాల అనంతరం ఆజాద్ మృతికి, అసన్‌సోల్ బొగ్గుగనిలో కార్మికుల మృతికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

మరికొన్ని చోట్ల

మధిర తాలూకా పినపాక గ్రామ పాఠశాలలు ఆజాద్ మృతికి సంతాపసూచకంగా మూసివేయబడ్డాయి.

ఖమ్మంజిల్లా బనిగండ్ల పాడు ఉన్నత పాఠశాల విద్యార్థిసంఘం ఆధ్వర్యాన సంతాపసభ జరిగింది.

పామర్రు వయోజన విద్యాలయంలోకూడా సంతాపసభ జరిగింది.

ఒంగోలు

ఆజాద్ మృతికి సానుభూతి తెలుపుతూ ఒంగోలు కొండమీది దేవాలయంవద్ద సభ జరిగింది. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఈ సభను ఏర్పాటు చేశాయి. ప్రజలు ఒక నిముషం సేపు మౌనంగా నిలబడ్డారు.

చీరాల

చీరాల రెడీమేడ్ ఓనర్సు అసోసియేషన్‌వారు శ్రీ వై. రంగనాయకులుగారి అధ్యక్షతను సమావేశమై ఆజాద్ మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

పెద్దాపురం

పెద్దాపురం ఆంజనేయస్వామి ఆలయంవద్ద ఈనెల 22వ తేదీన సంతాప సభ జరిగింది. ఉపన్యాసాల అనంతరం ఆజాద్ మృతికి, అసన్‌సోల్ బొగ్గుగనిలో కార్మికుల మృతికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

ఇత్తెహాద్ సంస్థ సంకుచితధోరణి

ముస్లిం ప్రముఖుల ఖండన

హైదరాబాద్, ఫిబ్రవరి 27

ఇత్తెహాద్ ముస్లిమీన్ సంస్థ సంకుచిత ధోరణిని ఖండిస్తూ పలువురు ముస్లిం ప్రముఖులు నిన్న మస్లీపట్లీలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు.

సభకు మీర్ మహమ్మద్ అలీఖాన్ అధ్యక్షతవహించారు. అఖ్తర్ హుసేన్, దావర్ హుసేన్ (ఎం.ఎల్.ఎ.) మున్నగువారు ఆ సభలో ప్రసంగిస్తూ భారతదేశం మతప్రసక్తిలేని లౌకిక దేశమనీ, అందుకని ముస్లింలు సంకుచిత మత దృక్పథాన్ని విడనాడి విశాల దృక్పథాన్ని అలవరచుకోవాలని వుద్బోధించారు. (వి. వి.)

తెఖ్లులు

గుత్తి - ఆదోని రోడ్డు మరమ్మత్తు అవసరం

గుత్తినుండి ఆదోనికి మధ్య 45 మైళ్ళ రోడ్డువున్నది. ఈ రోడ్డులో సుమారు 20 బస్సులు పది పదునైదు లారీలు, ఇతర వాహనాలు నడుస్తున్నవి. ఇది కొంత హైదేసీకు, కొంత జిల్లా బోర్డుకు చెందివున్నది. జిల్లా బోర్డు క్రింద వున్న రోడ్డు పరిస్థితి చాలా దుర్భరంగావున్నది. ఈరోడ్డు రిపేరీ చేయించి సుమారు 8 సంవత్సరాలు కావస్తున్నది. రోడ్డు నిండా రాళ్ళు లేచినవి. ఒక్కొక్కచోట అడుగు అడుగున్నర గుంతలుపడినవి. అక్కడక్కడ చిన్నచిన్న బ్రిడ్జీలు పడిపోయినవి. 2 మైలు రాయి మొదలు 17 వ మైలువరకు మంచిరోడ్డు అగుపడదు. 9 వ మైలు 10 వ మైలుమధ్య జొన్నగిరి గ్రామానికి సమీపములో ఒకబ్రిడ్జీ వున్నది. ఇది సుమారు 10 సంవత్సరాల నుండి శిథిలావస్థలో వున్నది. ఈ రోడ్డులో బస్సు వెళ్లేటప్పుడు డ్రైవర్‌కు, ప్రయాణీకులకు ప్రాణం బితుకు బితుకు మంటూ వుంటుంది. దీని విషయమై ప్రభుత్వ మంత్రులకు ఎన్నిసార్లు అర్జీలు, మెమొరాండాలు ఇచ్చినా పట్టించుకోలేదు.

25, 26 మైలు రాళ్ళ దగ్గర చిన్న హుల్తిహాండ్రినది వున్నది. దీనిని కంట్రాక్టుకు సుమారు లక్ష చిల్లరకు యిచ్చి 8 సంవత్సరాలు కావస్తున్నది. దీనిలో గోడలన్నీ తయారైనా సిమెంటు బండమాత్రం వేయకుండా నిలిపివేయడంవల్ల, పోయినసంవత్సరం అధిక వర్షాలవల్ల, హంద్రీనది దీభత్సంవల్ల మూడునాలుగు గోడలు క్రింద పడిపోయినవి. ఇందుకు బాధ్యులు ప్రభుత్వమా? లేక కంట్రాక్టరా? ప్రభుత్వంలోవుండే అజాగ్రత్తే కారణమని చెప్పాలి. ఇదేరోడ్డులో 29 వ మైలుదగ్గర, నల్లవాగు అనే ఒక వాగు వున్నది. వర్షాకాలంలో ఈ రోడ్డుగుండా నడిచే బస్సులు, లారీలు, ఇతర బండ్లు హంద్రీ వాగులలో నీరుపారి వొండుమట్టి కూరుకొని ఎక్కడి వక్కడ ఆగిపోవలసినదే. లేకుంటే దూరంగా తిరిగి వాటి గమ్యస్థానాలకు చేరవలయును. కావున ప్రభుత్వంవారు ఈ రోడ్డు పరిస్థితి శ్రద్ధగా పరికించి రోడ్డు రిపేరీలున్ను, శిథిలావస్థలోవున్న బ్రిడ్జీలున్ను తయారుచేయించవలెను.

వై. వెంకటరామిరెడ్డి,
పత్తికొండ.

శ్రీ కళా వెంకట్రావు గారి ఉపన్యాసాలు

బుద్ధారం ఉప ఎన్నికలలో రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారి ఉపన్యాసం "విశాలాంధ్ర" లో చదివాను. ప్రతివారు భూమి కావాలంటున్నారు. ఎక్కడవున్నదిభూమి? భూమి గుంజితే సాగడానికి రబ్బరా? కాదు అని శ్రీ వెంకట్రావుగారు సెలవిచ్చారు. ఈ ఉపన్యాసాలే 1955 ఎన్నికలలో ఇస్తే బాగుండేది. భూసంస్కరణలు కావాలంటే కాంగ్రెస్‌కే మీ ఓటు" అని వ్రాసిన వ్రాతలు చెరగనైనా లేదు. అప్పుడు సీట్లు అలంకరించడం కోసమే ఇలాంటి ఉపన్యాసాలు చెప్పారేమో శ్రీ వారు సెలవిస్తారా?

కె. రామదాసు,
టైలర్, గుంటుపల్లి.

ప్రాంతీయ వార్తావళి

నెల్లూరు

నెల్లూరు మోటారు కార్మికుల నిరసన ప్రదర్శన

పోలీసు అధికారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా

నెల్లూరు, ఫిబ్రవరి 26

కోవూరువద్ద లారీ నడుపుకొని వస్తుండిన డ్రయివరు శ్రీ అచ్చయ్యను నెల్లూరు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ షేక్ అబ్దుల్ వదీ సాహెబు అక్రమంగా కొట్టినందుకు నిరసనగా యీదినం సాయంకాలం 5 గంటలకు నెల్లూరులో మోటారు కార్మికులు, లారీ డ్రయివర్లు సుమారు రెండువందల మందికిపైగా బండాపేట, ట్రంకురోడ్డు, పోస్టాఫీసుపేట, పప్పులవీధి మీదలగు మెయిన్ రోడ్లమీద ప్రదర్శనచేశారు. "పోలీసు అధికార్ల జులుం పోవాలనీ, లారీ డ్రయివర్లందరూ యూనియన్‌లో చేరాలనీ, కార్మిక ఐక్యత పెంపొందాలనీ" నినాదాలిచ్చుకుంటూ తిరిగారు. పిమ్మట ఆత్మకూరు బస్సుస్టాండు సమీపంలో శ్రీ పి. రామకోటయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

ఈసభలో నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్ అధ్యక్షులు శ్రీ సి. వి. నరశింహంగారు డి. వై. యస్. పి. ఆనాడు డ్రయివరు అచ్చయ్యను కొట్టిన వుదంతాన్ని వివరించి, స్వతంత్రంవచ్చి పదేండ్లకు పైగా అయినా మోటారు కార్మికులమీద పోలీసు అధికార్లజులుం తగ్గకపోవడం విచారకర మన్నారు. లారీడ్రయివర్ల యిబ్బందులను గూర్చి వివరించారు. లారీకార్మికులందరూ యూనియన్ స్థాపించుకోవాలనీ, యిటువంటి అక్రమాలను ఐక్యంగా ఎదుర్కోవాలనీ కోరారు. మోటారు లేబరు యూనియన్ కార్యదర్శి శ్రీ వి. శ్రీనివాసులు రెడ్డిగారు కూడ మాట్లాడిన పిదప డి. వై. యస్. పి. గారి దౌర్జన్య చర్యలను నిరసిస్తూ సభవారు యేకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు.

సభలు, సమావేశాలు

కర్నూలుజిల్లా కమ్యూనిస్టుకమిటీ సమావేశం మార్చి 2, 3 తేదీలలో జరుగుతుంది.

మైకాగని మాజీ ఏజంటు అక్రమచర్యలు

గూడూరు, ఫిబ్రవరి 24

నెల్లూరుజిల్లా కలిచేడు, సీతారాంపైకాని కార్మికులకు మేనేజ్‌మెంటువారు చట్టప్రకారంగా పనులనుంచి నిలిపివేసి తిరిగి ప్రాంతీయ లేబర్ కమిషనర్ ఉత్తర్వుప్రకారం పనిలో పెట్టుకున్నారు. కాని పనిలో పెట్టుకొన్నప్పటినుండి కార్మికుల మధ్య రగడలు పెంచి, త్రాగుబోతులచేత కార్మికులను తిట్టించడం, కొట్టించడం తమ పనిగా యజమానులు పెట్టుకున్నారు. ఇందుకు గని మాజీ ఏజెంటు కాటంరెడ్డి చెంచురామిరెడ్డిగారు నాయకత్వం వహించుచున్నారు. తమ ధన ప్రాబల్యంతో స్థానిక పోలీసు అధికారులను వీరు కట్టుకొని అనేక దురాగతాలు జరిపిస్తున్నారు. ఇందువలన ఈ గని ప్రాంతంలోని రెండు చేలమంది కార్మికులలో తీవ్ర అశాంతి ఏర్పడుతున్నది. నెల్లూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు, జిల్లా కలెక్టరు వెంటనే ఈ విషయమై దర్యాప్తు జరిపించి ట్రేడ్ యూనియన్ హక్కులకు భంగం కల్గించకుండా తగు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు. కలిచేడు పోలీసు స్టేషనును సీతారాం కంపెనీ ఆవరణనుండి తీసివేయించి వేరేచోట పెట్టించాలనీ, శాంతిని నెలకొల్పాలని కూడా కోరుతున్నారు.

ఐ. ఎల్. టి. డి. కార్మిక సంఘ సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 27

మార్చి 2, 3 తేదీలలో విజయవాడలో జరుగుతుందని నిన్నటి విశాలాంధ్ర పత్రికలో ప్రకటించిన సమావేశం ఆఫీసు బేరర్ల సమావేశం మాత్రమేనని కార్యవర్గ సభ్యులది కాదనీ రాష్ట్ర ఐ.ఎల్.టి.డి. సంఘ కార్యాలయం వారు తెలియజేస్తున్నారు.

కందుకూరు డివిజన్

మోటారు కార్మికుల సమావేశం

నెల్లూరు, ఫిబ్రవరి 24

కందుకూరు డివిజన్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్సు యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిన్న సాయంకాలం యూనియన్ అధ్యక్షులు శ్రీ బత్తుల శంకరరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. 45 మంది కార్మికులు హాజరైనారు.

మౌలానా అబుల్‌కలాం ఆజాద్, బులుసు సాంబమూర్తి, చినకురు బొగ్గుగని ప్రమాదానికి గురై మరణించిన 185 మంది కార్మికుల కుటుంబాలకు సానుభూతి చూపుతూ అందరూ రెండునిమిషాలులేచి నిలబడ్డారు.

చిత్తూరుజిల్లా మోటారు కార్మికుల న్యాయమైన కోర్కెలకొరకు, వారం దినములనుండి చిత్తూరులో నిరాహార వ్రతం సాగిస్తున్న ఆ యూనియన్ అధ్యక్షులు శ్రీ సి. డి. నాయుడు గారిపట్లి సానుభూతి చూపుతూ ప్రభుత్వం యీ వివాదాన్ని వెంటనే పరిష్కరించి నిరశనవ్రతం ఆపించాలని కోరారు.

యూనియన్ నిబంధనావళిని చర్చించి ఆమోదించి ట్రేడ్ యూనియన్ యాక్టు ననుసరించి యూనియన్‌కు రిజిస్టరు చేయించుటకు 7 మంది కార్మికులకు అధికారమిస్తూ తీర్మానించారు.

నాగులవరం చెరువు పని ప్రారంభం

నాగులవరం, ఫిబ్రవరి 25

నెల్లూరు జిల్లా కావలితాలూకా నాగులవరం గ్రామం చెరువుపని ప్రారంభించబడింది. చెరువుపని అంచనా రు. 7,500 లు. నాగులవరం గ్రామస్థులే తెండరుపెట్టి కంట్రాక్టు తీసుకొన్నారు.

నాగుల వరము గ్రామం చెరువు పని మరమ్మత్తులు చేయించాలని 1958 సంవత్సరంనుండి గ్రామ రైతులు, తాలూకా రైతుసంఘం, తాలూకా కమ్యూనిస్టుపార్టీ, జిల్లా కలెక్టరు, వారు ఎవరూ లేకపోయారు.

తీర్మానాలు పంపారు, పత్రికలుద్వారా గట్టిగా అర్థింపెట్టారు. రాయబారాల ద్వారా, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులద్వారా అనేకమార్లు అంగీకార జేశారు. దాని ఫలితంగా 1958 డిసెంబరు 22 వ తేదీన అప్పట్లో రెవిన్యూ డివిజనలు ఆఫీసరు శ్రీ నారాయణమూర్తిగారు నాగులవరం గ్రామానికి వచ్చారు. వారితోటు మైనరు యిరిగేషన్ ఎంజనీరు, గ్రామాధికారులు చెరువును మాడటానికి వచ్చారు. అప్పట్లో తాలూకా కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ షేకు భాషాంగారి నాయకత్వాన సుమారు 400 మంది రైతులు రాయబారానికి వచ్చి రెవిన్యూ డివిజనలు ఆఫీసరుగారిని కలుసుకొన్నారు. గతంలో కంట్రాక్టరు సక్రమంగా పనిచేయలేదని, తిరిగ అంచనాలు వేయించి మరమ్మత్తులు చేయించాలని శ్రీ భాషాంగారు కోరారు. అందులకు వారు అంగీకరించి మరల అంచనాలు వేయించి పని జరిగేట్లు చేయగలనని తెల్పారు. అది మొదలు గ్రామ రైతాంగం అనేకమార్లు జిల్లా, తాలూకా అధికారులకు అర్జీలు పంపుకోవడమైంది. తత్ఫలితంగా అంచనాలు వేయించి కంట్రాక్టు గ్రామస్థులకే యిచ్చారు. పని ప్రారంభించి చేయిస్తున్నారు. చెరువుపని అంచనా రూ. 7500 లు. నాగులవరం గ్రామస్థులే తెండరుపెట్టి కంట్రాక్టు పొందారు.

శ్రీ మల్లాది గోవిందశాస్త్రిగారి మరణం

తెనాలి, ఫిబ్రవరి 27

గుంటూరు, తెనాలి నాటక కంపెనీలలో నటుడుగా వాసికెక్కిన శ్రీ మల్లాది గోవిందశాస్త్రిగారు తన ఎనుబదవపేట మరణించారు. వీరు తొలుత స్త్రీ వేషాలు వేసేవారు. తరువాత పాండవ విజయంలో కృష్ణునిపాత్ర ధరించేవారు. హరిశ్చంద్ర పాత్ర పోటీలో గెలుపొందారు. తెనాలి కంపెనీలో యముడు; జలంధరుడు, క్రూరసేన పాత్రలు ధరిస్తూ వుండేవారు. శ్రీ శాస్త్రిగారు గుంటూరు వాస్తవ్యులు. తన వృద్ధాప్యంలో విజయవాడలో వీధిబడి పెట్టుకొని కాలం గడుపవలసి వచ్చింది. చనిపోయే నాటికి వీరికి "నా" అని చెప్పుకొనే వారు ఎవరూ లేకపోయారు.

To know about the SOVIET UNION read

SOVIET BOOKS & PERIODICALS

"V/o Mezhdunarodnaya Kniga" offers to India:

Available from:

People's Publishing House, Asaf Ali Road, New Delhi 1
Assam National Book Agency, Panbazar, Gauhati;
Current Book Distributors, 3[illegible] Madan Street, Calcutta 13;
National Book Agency, 12, Bankim Chatterjee Street, Calcutta 12;
New Age Book Centre, Jodhawla, Banaras;
New Century Book House, C[illegible], Majestic Circle, Bangalore City;
New Century Book House, 109, Mount Road, Madras;
P. P. H. Bookstall, 221, Sandhurst Road, Bombay 4
People's Book House, City Road, Hyderabad (Dn.)
People's Book House, Opp. B. N. College, Patna 4;
Prabhath Book House, Ernakulam.
Current Book House, Maruti Lane, Raghunath Dadaji Street, Bombay 1;
New Book Co., Kitab Mahal, 188-190, Hornby Road, Bombay
Vishalandhra Publishing House, Buckinghampet, Vijayawada

భారత అమెరికా వర్తక ఒప్పందం

అమెరికా పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అంగీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27

భారత, అమెరికాదేశాల మధ్య వర్తకాన్ని, ఆర్థిక సహకారాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోడానికి ఉభయ ప్రభుత్వాలకు ఒడంబడిక కుదిరింది. ఒడంబడిక పత్రంపైవాషింగ్టన్‌లోనేడు సంతకాలు జరిగాయి.భారత వాణిజ్యశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎ. లాల్, అమెరికా వాణిజ్యశాఖ సహాయ కార్యదర్శి సంతకాలు చేశారు.

వీరిద్దరి సంతకాలతో వాషింగ్టన్‌లోనూ, న్యూఢిల్లీలోనూ నేడొక సంయుక్త ప్రకటన వెలువడింది.

ఉభయదేశాల మధ్య వర్తకాన్ని, ప్రయాణాలనూ, సాంకేతికజ్ఞానాన్నీ, ఇంకా ఎక్కువ చేయడానికి సమగ్ర మంతమైన చర్యలు తీసుకోవేందుకు ఉభయ ప్రభుత్వాలూ అంగీకరించాయని ఈసంయుక్త ప్రకటన తెలుపుతూంది.

భారతదేశంలోకి అమెరికా ప్రైవేటు పెట్టుబడులు మరింతఎక్కువగా రాకడానికి ప్రోత్సాహం ఇచ్చేందుకూ ఉభయదేశాల పరిశ్రమలు సాంకేతికంగా పరస్పరం సహకరించుకోడాన్ని ప్రోత్సహించేందుకూ ఉభయ ప్రభుత్వాలూ అంగీకరించాయి. రెండుసార్లు పన్నులు పడకుండా ఉండేలా ఒప్పందం కుదుర్చుకోడానికి ప్రయత్నించాలని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రకు క్షామ నివారణ నిధి

గోపాలరెడ్డిగారి ప్రకటన

హైద్రాబాదు, ఫిబ్రవరి 26

ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు నేడు శాసనసభలో బడ్జెటును ప్రతిపాదిస్తూ హైనాన్సు కమిషన్ వారి సూచనమేరకుప్రత్యేక క్షామనివారణ నిధిని నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించారు. ప్రకృతి ఉత్పాతాల నెదుర్కొనడం కోసం ఏటా 75 లక్షలను కేటాయించాలని హైనాన్సు కమిషనువారు సూచించారు.

ఆంధ్ర-తెలంగాణాలలోనిఖజానా అకౌంటు శాఖలను విలీనం చేస్తామని కూడా ఆయన ప్రకటించారు.

ప్లీడరీలకు, సబ్ ప్లీడరీలకు కావలసిన అక్కౌంటెంట్లు, అకౌంటు గుమస్తాలకు తరిఫీదు ఇవ్వడంకోసం గుంటూరులో ఒక పాఠశాలను నెలకొల్ప సంకల్పించామనికూడా ఆయన వెల్లడించారు. ఇప్పుడీలాంటిపాఠశాల ఒకటి హైద్రాబాదులో వుంది.

హైద్రాబాదు గోడౌనులనాణాకాకాబరేషను పెట్టుబడిలో 25 శాతం రైల్వే నిధులనుంచి ఇవ్వడానికి కేంద్రం అంగీకరించిందని చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధికి బడ్జెట్ కేటాయింపు

మొత్తం కోటి 75 లక్షలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 27

ఆంధ్ర ప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమానికి ఈ యేడు బడ్జెట్‌లో రు. 1,75,30,000 లను కేటాయించారు.

ఈ మొత్తంలో రు. 24 లక్షలు సహకార ప్రాతిపదికపై నడుస్తున్న స్పిన్నింగ్ మిల్లులకు, రు. 85 లక్షలు హైద్రాబాద్‌కో ఆపరేటివ్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్లులో పెట్టుబడిగా పెట్టటానికి కేటాయించారు.

ఆంధ్ర పేపరుమిల్లు అభివృద్ధికి రు. 20 లక్షలు, పింగాణీ పరిశ్రమకు రు 2½ లక్షలు, సాహిత్యగ్రంథాలను అచ్చువేసే ప్రభుత్వ ప్రెస్సుకు రు 5 లక్షలు కేటాయించారు.

పోతే విశాఖపట్నంలో నెలకొల్పబోతున్న పారిశ్రామిక ఎస్టేట్‌కు రు. 3,80,000 లు, విజయవాడలో నెలకొల్పే ఎస్టేట్‌కు రు. 2,30,000 లు, సామర్లకోట ఎస్టేట్‌కు రు. 1,40,000 కేటాయించారు. (వి. వి.)

ఆంధ్రలో జాతీయ విస్తరణ కేంద్రాలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 27

1958-59 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తం 65 జాతీయ విస్తరణకేంద్రాలను ప్రారంభిస్తారు. వీటిలో 42 ఆంధ్ర ప్రాంతానికి, 23 తెలంగాణాప్రాంతానికి చెందినవి. 32 కేంద్రాలు 1958ఏప్రిల్‌లోను, మిగతావి అక్టోబరులోను ప్రారంభించబడతాయి. (వి. వి.)

ప్రభుత్వ యంత్రాన్ని సంస్కరించాలి

గవర్నరు ప్రసంగంపై చర్చకు సమాధానమిస్తూ శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగం

తిరువనంతపురం, ఫిబ్రవరి 27

ప్రభుత్వ యంత్రాంగాన్ని సమూలంగా సంస్కరించటం అవసరమని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ గవర్నరు ప్రసంగంపై శాసనసభలో జరిగిన 7½ గంటల చర్చకు సమాధానమిస్తూ, ఆహార సమస్య, నిరుద్యోగసమస్యల పరిష్కారానికి ప్రతిపక్షాలు ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తిచేశారు. పరిపాలనా యంత్రంలోని లోపాలను సరిదిద్దటంలో అన్ని పక్షాలు తోడ్పడాలని కూడా ఆయన విన్నవించారు.

కేవలం కేరళలో మాత్రమేకాక, యావద్భారతదేశంలో ఎదురౌతున్న ముఖ్య సమస్యలు గవర్నరుప్రసంగంలో ప్రస్తావించబడినవి. దేశంలోని ఆహార, ఆర్థికపరిస్థితిపై గౌహతి కాంగ్రెసు మహాసభచేసిన తీర్మానాలలోని కొన్ని భాగాలను ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ కాంగ్రెసుసభ్యులకు చదివి విన్పించారు.

ఈ సమస్యలకు గవర్నరు ప్రసంగంలో ప్రముఖ స్థానం యివ్వబడింది. గౌహతి కాంగ్రెసు మహాసభ చేసిన తీర్మానాలను అమలు జరపటానికి కేరళ కాంగ్రెసువాదులు ఏమి చేయబోతున్నారని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

ప్రత్యేకించి కేరళ రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రం చాల లోపభూయిష్టంగా వున్నందునే, ప్రణాళిక పథకాలను అమలు జరపటంలో లేనిపోని బాధలు జరుగుతున్నదనీ,అందుచేత ప్రభుత్వ యంత్రంలోని లోపాలను సరిదిద్దకపోతే, పనులేవీ జరగవనీ, కనుక ఈ విషయంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంతో సహకరించాలనీ,శ్రీనంబూద్రిపాద్ విజ్ఞప్తిచేశారు.

గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చలో దాదాపు 25 మంది సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష సభ్యులంతా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు. కేరళ ప్రభుత్వం లోగడ ఆంధ్ర నుంచి బియ్యం కొనుగోలుబియ్యంలో కుంభకోణం జరిగిందనీ, కమ్యూనిస్టు సభ్యులపట్ల ప్రభుత్వం పక్షపాతం ప్రదర్శిస్తున్నదనీ, ప్రణాళికమ అమలు జరపటంలో ప్రభుత్వం విఫలమైనదనీ ప్రతిపక్ష సభ్యులు తమప్రసంగాలలో ఆరోపించారు.

కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళికలోని వివిధాంశాలను కేరళ ప్రభుత్వం ఎలా అమలు జరుపుతున్నదో విశదీకరిస్తూ కమ్యూనిస్టు సభ్యులు మాట్లాడారు. ఉత్పత్తిని ఇతోధికం చేయటంద్వారా మాత్రమే ఆహార సమస్యను, ఇతర సమస్యలను పరిష్కరించటం సాధ్యపడుతుందని కమ్యూనిస్టు సభ్యులు వక్కాణించారు.

చంద్రునిచుట్టూ తిరిగే స్పుత్నిక్

సోవియట్ శాస్త్రజ్ఞుల సన్నాహాలు

లండన్, ఫిబ్రవరి 25

సోవియట్ యూనియన్ శాస్త్రజ్ఞులు త్వరలో చంద్రమండలానికి రాకెట్‌ను పంపించేందుకు సన్నాహాలు సాగిస్తున్నారని "డెయిలీ వర్కర్" మాస్కో విలేఖరి వ్రాస్తున్నాడు. మొదట చంద్రమండలానికి రాకెట్ పంపించి, అటుపిమ్మట చంద్రునిచుట్టూ తిరిగే రాకెట్‌ను వారు పంపిస్తారని తెలుస్తోంది.

మానవ స్పుత్నిక్ భూమిచుట్టూ కాక, చంద్రునిచుట్టూ ప్రదక్షిణలను చేస్తుందనీ, అందుకు అవసరమైన సన్నాహాలను సోవియట్ శాస్త్రవేత్తలు పూర్తిచేస్తున్నారనీ ఆ విలేఖరి తెలుపుతున్నాడు.

భూమిచుట్టూ తిరిగే స్పుత్నిక్‌ను అంతరిక్షంలోకి పంపటానికి సెకనుకు 5 మైళ్ళ వేగంతో పయనించే రాకెట్ సరిపోతుంది. అయితే, చంద్రుని చుట్టూ ప్రదక్షిణం చేసే స్పుత్నిక్‌ను పంపాలంటే, సెకనుకు 7 మైళ్ళ వేగంతో పయనించగల్గిన రాకెట్ అవసరం అవుతుంది.

స్పుత్నిక్‌లద్వారా అంతరిక్షంలోకి పంపిన జీవరాసులను తిరిగి భూమిపైకి రప్పించటంలో గల చిక్కులను సోవియట్ శాస్త్రవేత్తలు జయప్రదంగా పరిష్కరించగలిగారని ఈ మధ్య మాస్కో రేడియో ప్రకటించింది.

దక్షిణ హిందీ ప్రచార సభ ఆంధ్రప్రదేశ్ శాఖ

కార్యదర్శిగా శ్రీ వేమూరి ఆంజనేయశర్మ నియామకం

హైద్రాబాద్, ఫిబ్రవరి 27

దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్ర, హైద్రాబాద్ శాఖలు రెండూ ఈ వేళ సంలీనమైపోయాయి. ఇకముందు ఇది ఆంధ్రప్రదేశ్ శాఖగా వ్యవహరించ బడుతుంది. ఈ శాఖ ప్రధాన కార్యాలయాన్ని హైద్రాబాద్‌లో నెలకొల్పుతారు.

దక్షిణ భారత హిందీ ప్రచారక సభ ఆంధ్ర ప్రదేశ్ శాఖకు శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారు కార్యదర్శిగానూ, శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు దక్షిణ హిందీప్రచార సభ (మద్రాసు) సంయుక్త కార్యదర్శిగానూ పనిచేస్తారు. (వి. వి)

నూనె గానుగులపై అమ్మకపు పన్ను

హైద్రాబాద్, ఫిబ్రవరి 26

విద్యుచ్ఛక్తినిఉపయోగించని నూనె గానుగులకు, సహకార ప్రాతిపదికపైన నడిచే నూనె గానుగులకు అమ్మకపు పన్ను మినహాయించామని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు శాసనసభలో శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఒక ఉమ్మడి కుటుంబంలో ఒకటికి మించిన గానుగు లున్నప్పుడు అన్నింటినీ మినహాయించడం న్యాయంకాదా అని శ్రీ ప్రగడ కోటయ్యగారు అడగగా అది సాధ్యంకాదని మంత్రి జవాబిచ్చారు. ఉమ్మడి కుటుంబంలో ఒకటికి మించిన గానుగు లున్నప్పుడు అది సహకార ప్రాతిపదికపైనే నడిపే పక్షంలో మినహాయించడం సాధ్యమన్నారు. (వి. వి.)

బ్రిటిష్ పన్నుల విధానం

సమర్థించిన మంత్రికి ప్రాయశ్చిత్తం

లండన్, ఫిబ్రవరి 26

ఇంగ్లాండులో ఇళ్ళ అద్దెలు పెంచుతూ చట్టంచేసిన భవనాల మంత్రి హెన్రీబ్రూక్ జన సమితి సభలో మాట్లాడబోగా ఆ చట్టాన్ని వ్యతిరేకించే అసంఖ్యాక ప్రజానీకం "పదవినుంచి వైదొలగు" అని నినాదాలుచేస్తూ ముందుకు తోసుకు వచ్చారు.

మంత్రి ఏదో మాట్లాడబోయాడు. కాని, లాభం లేకపోయింది. అధికారులు సద్దు సెలకోల్పాలని చూశారు. ఫలితం లేకపోయింది. అప్పుడాయన పోలీసులను శరణుజొచ్చి ఒక గదిలోకిదూరితలదాచుకొనవలసి వచ్చింది.

విజయవాడలో చైనా ఇంజనీర్ల బృందం సభ్యులు

విజయవాడ, ఫిబ్రవరి 27

ప్రస్తుతం మనదేశంలో పర్యటిస్తున్న చీనాదేశపు ఇంజనీర్ల బృందంలోని ఇద్దరుసభ్యులు నేటి సాయంత్రం విజయవాడ వచ్చారు. రేపు 28 ఉదయం కృష్ణాబ్యారేజ్‌ని చూస్తారు.

శాసనసభ నుంచి స్వతంత్రుల వాకౌట్

హైద్రాబాద్, ఫిబ్రవరి 27

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నుంచి స్వతంత్ర గ్రూపు శాసనసభ్యులు ఈవేళ వాకౌట్ చేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత శాసనసభ సమావేశాన్ని ఒకటి రెండు రోజుల పాటు వాయిదావేసి, బడ్జెట్‌ను పరిశీలించే అవకాశం సభ్యులకు ఇవ్వనందున, అందుకు నిరసనగా తాము వాకౌట్ చేస్తున్నామని స్వతంత్ర గ్రూపు నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు శాసనసభలో ప్రకటించారు.విపక్షగ్రూపుసభ్యులు తొమ్మిదిమంది సభనుంచి నిష్క్రమించారు.

కొద్దిసేపైన తర్వాత వారంతా తిరిగి శాసనసభ సమావేశానికి హాజరయ్యారు.

ఎగువ సభకు ధనం కేటాయింపు

హైద్రాబాద్, ఫిబ్రవరి 27

ఆంధ్రప్రదేశ్ ఎగువసభకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు 3,45,000 లను కేటాయించారు. ఎగువసభలో 90 మంది సభ్యులుంటారు.

బహుశా జూలైమాసంలో ఆంధ్ర ప్రదేశ్ ఎగువసభ ఏర్పాటు కావచ్చునని భావించబడుతోంది. (వి.వి.)

అణుయుద్ధానికి బ్రిటన్ సంసిద్ధత

రక్షణ విధానంపై కామన్సులో శాండిస్ వివరణ

లండన్, ఫిబ్రవరి 26

రష్యా సాంప్రదాయక ఆయుధాలతో దాడిచేస్తే పశ్చిమ దేశాలవారు అణ్వాయుధాలతో తిరుగుదాడి చేయడం తప్ప వేరుమార్గం లేదని బ్రిటిష్ రక్షణమంత్రి డంకన్ శాండిస్ నేడు కామన్సు సభలో రక్షణ విధానంపై చర్చను ప్రారంభిస్తూ చెప్పారు. ఈసమస్యపై చర్చ రెండు రోజులపాటు జరుగుతుంది.

ప్రభుత్వ అణుయుద్ధ విధానాన్ని చూసి చాలామందికి ఆశ్చర్యం కలుగుతున్నదనీ, ఇది కొందరికి నచ్చినా నచ్చకపోయినా ప్రభుత్వ విధానం మాత్రం మారబోదనీ ఆయనఅన్నారు.

అణ్వాయుధాల ఎదురుదాడి సన్నాహంవల్ల మాత్రమే శాంతి నెలకొనగలదన్నారు.

సైనిక ప్రగల్భాలను కట్టిపెట్టాలి

అమెరికా ప్రభుత్వానికి గూఢచారి శాఖాధిపతి హితవు

వాషింగ్టన్, ఫిబ్రవరి 27

ప్రపంచంలో, అందులో నూ ముఖ్యంగా తటస్థ దేశాల్లో అమెరికా తన పరపతిని కాపాడుకోవాలంటే, కత్తి ఝుళిపింపులను బాగా తగ్గించుకోవాలి అని అమెరికా గూఢచారి శాఖ అధిపతి జార్జి ఆలెన్, సెనేటు సభ విదేశాంగ వ్యవహారాల ఉపసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

అమెరికాకు ఇంత బలం ఉంది అంత బలంఉంది అని సైనిక, దౌత్య, తదితర అధికారులు చాలా ప్రకటనలు చేస్తున్నారని పేర్కొని, ప్రపంచ సమస్యల పరిష్కారానికి అమెరికా ఒక్క సైనిక బలంమీదనే ఆధారపడి ఉండనే దురభిప్రాయాన్ని ఇలాంటి ప్రకటనలు అన్ని దేశాల ప్రజల్లోనూ కలిగిస్తున్నవన్నారు.

ఈనాడుప్రపంచశాంతికిఅమెరికా వల్ల ఎక్కువప్రమాదం ఉందా, లేక సోవియటువల్లనా అనే విషయమై ప్రపంచ ప్రజాభిప్రాయం ఇందు నుంచు సరిసమానంగా ఉందని ఆయన తెలిపారు.

ఎంతో దూరపు స్టేషన్ల శ్రావ్య గానము!

అమ్‌జెల్ బ్యాటరీ రేడియోలో అనేక దూరపు స్టేషన్లనుంచి గూడా శ్రావ్యమగు గానమును వినవచ్చును. మీ అమ్‌జెల్ రేడియో వ్యాపారస్తుని నేడే కలుసుకొండి.



దీనిని చూసి, విని కొనుటకు నిశ్చయించుకోండి.

AMZEL
అమ్‌జెల్ పేరే మీకు గ్యారంటి
అమ్‌జెల్ ప్రైవేట్ లిమిటెడ్,
న్యూ క్వీన్స్ రోడ్డు, బొంబాయి 4.
AM.58.2 TEL. EVEREST

కాళిదాస్ రేడియోస్
సుల్తాన్ బజార్ - హైదరాబాద్

ఆంధ్ర ప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:
మూర్తి ఇండస్ట్రియల్ ఎంటర్ ప్రైసెస్
రంగయ్యప్పారావు వీధి - విజయవాడ.



సంపాదకవర్గం: మద్దూరి చంద్రశేఖరరావు (అధ్యక్షులు); కాట్రగడ్డ గోపాలరావు, పీటుకూరు బలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్: విశాలాంధ్ర విద్యాసమితి తరపున కాట్రగడ్డ గోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.